S.S.C. PUBLIC EXAMINATIONS, MARCH 2011

# SOCIAL STUDIES - PAPER - II

221 (A)

Parts A and B

**Time : 2 Hours** **Part - A** **Marks : 35**

## SECTION -I

*5 x 2 = 10*

*సూచనలు :- 1. ప్రతి గ్రూపు నుండి 2 ప్రశ్నలకు తగ్గకుండా ఏవేని ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.*
*2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.*

### Group - A

1. భారతదేశానికి ఆ పేరెలా వచ్చింది ?
2. ఋతుపవనారంభం అంటే ఏమిటి ?
3. అడవుల లక్షణాన్ని, రకాలను ప్రభావితం చేసే అంశాలేవి ?
4. జనాభా విస్ఫోటనం వలన కలిగే సమస్యలేవి ?

### Group - B

5. అవ్యవస్థీకృత రంగం అంటే ఏమిటి ?
6. ప్రాంతీయ అసమానతల సూచికలు ఏవి ?
7. హరిత విప్లవం అంటే ఏమిటి ?
8. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలేవి ?

## SECTION -II

*4 x 1 = 4*

*సూచనలు :-1. ఈ క్రింది ప్రశ్నలలో ఏవేని నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.*
*2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.*

9. 'రే' లేదా 'కల్లార్' అంటే ఏమిటి ?
10. శీతోష్ణస్థితి వర్గీకరణలో అనుసరించే రెండు ముఖ్య పద్ధతులేవి ?
11. సిమెంటు పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలేవి ?
12. భారతదేశంలోని ముఖ్యమైన రెండు ఆర్థిక సమస్యలేవి ?
13. పెట్టుబడి ఆధారంగా పరిశ్రమలను ఎన్ని రకాలుగా విభజించవచ్చు ?
14. ప్రణాళిక సంఘం అధ్యక్షుడెవరు ?

## SECTION -III

*4 x 4 = 16*

*సూచనలు :-1. ప్రతి భాగము నుండి 2 ప్రశ్నలకు తగ్గకుండా, ఏవేని నాలుగు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి.*
*2. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.*

### Group A

15. భారతదేశములో దీవుల సముదాయము, వాటి పుట్టుక, విస్తరణ గూర్చి వ్రాయండి.
16. మేజర్, మీడియం, మైనర్ నీటి పారుదల పథకాల మధ్య వ్యత్యాసాలను తెల్పండి.
17. ముఖ్య ఖనిజాల విస్తరణలోని స్పష్టమైన లక్షణాలను పేర్కొనండి.
18. రోడ్డు రవాణా వలన కలిగే లాభాలేమిటి ?

## Group B

19. భారతదేశంలో సాంఘిక, ఆర్థిక వ్యత్యాసాలకు కారణమైన భూ-ఒడంబడిక పద్ధతులు ఏవి ?
20. ఉపాధిని పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించండి.
21. భారతదేశంలో వృత్తి వ్యవస్థ నిర్మాణాన్ని వివరించండి.
22. భారతదేశంలో సాధారణ, నిర్దిష్ట ప్రణాళికల లక్ష్యాలను వివరించండి.

## SECTION -IV

*1 x 5 = 5*

*సూచనలు :-1. మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వాటిని గుర్తింపుము.*

## Group A

23. 1) హైదరాబాద్ 2) సింధునది 3) ఆల్పైన్ అడవులు 4) బంగ్లాదేశ్ 5) తిరుపతి

## (or) Group B

24. 1) కర్కాటరేఖ 2) నాగార్జున సాగర్ ప్రాజెక్టు 3) రూర్కెలా 4) కోల్‌కత్తా ఓడరేవు
5) 7వ నంబర్ జాతీయ రహదారి

## SOCIAL STUDIES, PAPER - II

**Time : 30 minutes** **Marks : 15**

## Part - B

*గమనిక :- 1. ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (A, B, C, D) బ్రాకెట్లలో పెద్ద అక్షరములలో (Capital letters) వ్రాయండి.* *10 x ½ = 5*

1. జాతీయ వరద నియంత్రణ కార్యక్రమం ప్రారంభించబడిన సం॥ ( )
A) 1954 B) 1952 C) 1950 D) 1948

2. ముళ్ళ జాతి అడవులు గల రాష్ట్రం ( )
A) ఆంధ్రప్రదేశ్ B) రాజస్థాన్ C) అసోమ్ D) బీహార్

3. నల్లరేగడి భూములు ఈ పంటకు అనుకూలం ________ ( )
A) వరి B) ప్రత్తి C) గోధుమ D) జనుము

4. నైవేలి (తమిళనాడు) దీనికి ప్రసిద్ధి ( )
A) లిగ్నైట్ B) మాంగనీస్ C) బాక్సైట్ D) బొగ్గు

5. శంషాబాద్ విమానాశ్రయం గల నగరం ( )
A) న్యూఢిల్లీ B) చెన్నై C) హైదరాబాద్ D) బెంగళూరు

6. ప్రాంతీయాభివృద్ధి సూచికలన్నీ పరిగణనలోకి తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ స్థానం ( )
A) పదవ B) ఐదవ C) నాల్గవ D) ఆరవ

7. ఆసియా దేశాలన్నింటిలోకి ఆయుః ప్రమాణం అధికంగా గల దేశం ( )
A) థాయిలాండ్ B) సింగపూర్ C) మలేషియా D) ఫిలిప్పీన్స్

8. సామాజిక ఆవాస పథకం ( )
A) IAY B) SGSY C) RWP D) CAD

9. ప్రస్తుతం మనం ఈ ప్రణాళికా కాలంలో ఉన్నాం. ( )
A) తొమ్మిదవ B) పదవ C) పదకొండవ D) పన్నెండవ

10. ఐదవ ప్రణాళికను మధ్యస్థంగా ఈ సంవత్సరంలో నిలిపి వేశారు.
A) 1974 B) 1980 C) 1978 D) 1982 ( )

**సూచనలు :- II. ఈ క్రింది ఖాళీలు పూరింపుము.** *10 x ½ =5*

11. భారతదేశం భూ సరిహద్దు పొడవు ______________ కి.మీ.
12. వజ్రాలు ఎక్కువగా లభించు రాష్ట్రం ______________
13. మొట్టమొదటి సిమెంటు పరిశ్రమ ______________ వద్ద ఏర్పాటైంది.
14. సిమ్లా ______________ రాష్ట్రం రాజధాని.
15. నదీ ఆధార ఓడరేవు ______________
16. ______________ ఆర్థిక వ్యవస్థలో సప్లయి, డిమాండ్‌లు ధరలను నిర్ణయిస్తాయి.
17. శ్రమ, పని నుండి వచ్చే ఆదాయాన్ని ______________ అంటారు.
18. 1986లో ఐక్యరాజ్యసమితి ______________ కి తలసరి. స్థూల జాతీయోత్పత్తి తక్కువగా ఉన్న 144 దేశాలను నిమ్న దేశాలుగా వర్గీకరించింది.
19. తెలంగాణా, రాయలసీమల కోసం ______________ సం॥లో ప్రాంతీయ పథకాలను ప్రారంభించారు.
20. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు ______________ తో ముడిపడి ఉన్నాయి.

**సూచనలు :- III. ఈ క్రింది వానిని జతపరచండి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** *5 x ½ = 2½*

| Group A | "A" | Group B |
|---|---|---|
| 21. లక్షదీవులకు దగ్గరగా గల దేశం | (    ) | (A) కోల్‌కత్తా |
| 22. కాంటూర్ బండింగ్ | (    ) | (B) విశాఖపట్నం |
| 23. ఆగ్నేయ రైల్వే మండలం | (    ) | (C) శ్రీనగర్ |
| 24. ధాల్ సరస్సు | (    ) | (D) మాల్దీవులు |
| 25. సహజ నౌకాశ్రయం | (    ) | (E) మృత్తికా క్రమక్షయం |
| | | (F) చెన్నై |

*5 x ½ = 2½*

| Group A | "B" | Group B |
|---|---|---|
| 26. కేంద్రీకృత ప్రణాళిక | (    ) | (A) మాధ్యమిక వస్తువులు |
| 27. టెలివిజన్‌లు | (    ) | (B) మూడవ పంచవర్ష ప్రణాళిక |
| 28. టైర్లు | (    ) | (C) మూలధన వస్తువులు |
| 29. స్వయంసమృద్ధి | (    ) | (D) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ |
| 30. మానవ వనరులు | (    ) | (E) వినియోగ వస్తువులు |
| | | (F) 8వ పంచవర్ష ప్రణాళిక |
| | | (G) పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ |